ప్రజాశక్తి

ఆదివారం 28 జులై 2024 8 పేజీలు




గుంటూరు



పల్నాడు

సబ్జెక్ట్ టీచర్ల కొరత



- హైస్కూల్స్‌లో ఎస్‌జిటిలతోనే బోధన

- తూతూమంత్రంగా చదువులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంలో కీలకమైన ఉపాధ్యాయుల నియామకంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. పేరుకు హైస్కూళ్లే అయినా ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయులతోనే బోధన చేయిస్తున్నారు. దీంతో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక ఇబ్బంది పడుతున్నారు. గుంటూరు నగరంలో అప్‌గ్రేడ్ అయిన వివిధ మున్సిపల్ హైస్కూల్స్‌లో సబ్జెక్ట్ టీచర్ల కొరత వెంటాడుతోంది. మూడేళ్ల క్రితం అప్పర్ ప్రైమరీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేశారు. కానీ అందుకు అనుగుణంగా సబ్జెక్ట్ టీచర్లను మాత్రం ఇవ్వలేదు. 1-5వ తరగతి వరకూ బోధించే ఉపాధ్యాయుల్ని ఎస్‌జిటిలు, 6-10వ తరగతి వరకూ బోధించే సబ్జెక్ట్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్లుగా పిలుస్తారు. హైస్కూల్స్‌లో ప్రతి సబ్జెక్టుకు విద్యార్థుల సంఖ్యను బట్టి కనీసం ఒక సబ్జెక్ట్ టీచర్ ఉండాలి. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలు హైస్కూల్స్‌లో ఒకరిద్దరు తప్ప సబ్జెక్ట్ టీచర్లు లేరు. అదే పాఠశాల ప్రాంగణంలోని ఎలిమెంటర్ స్కూల్ ఉపాధ్యాయులతోగానీ, ఇతర పాఠశాలల్లోని ఎస్‌జిటిలతోనే బోధన చేయిస్తూ మమ అనిపిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది.

సాధారణంగా హైస్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్ల ద్వారానే బోధన చేయిస్తారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు కూడా సబ్జెక్టు టీచర్లతో బోధన చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయనే పేరుతో గత ప్రభుత్వం ఆయా తరగతుల్ని ప్రాథమిక పాఠశాలల నుండి వేరు చేసి హైస్కూల్స్‌లో విలీనం చేశారు. కానీ మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో మాత్రం అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్స్‌లో సబ్జెక్టు టీచర్ల లేరు. ప్రతి హైస్కూల్లో ఆరు సబ్జెక్టులకు ఒక్కొక్కరు చొప్పన కనీసం ఆరుగురు స్కూల్ అసిసెంట్లు ఉండాలి. కానీ వివిధ హైస్కూల్స్‌లో ఒక్కరిద్దరే ఉన్నారు. మిగిలిన సబ్జెక్టులను ఎస్‌జిటిలతోనే బోధిస్తున్నారు. స్వర్ణాంధ్ర నగర్‌లోని అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్‌లో ఇప్పటికే రెండు బ్యాచ్‌లు పదో తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లాయి. ప్రస్తుతం మూడో బ్యాచ్ నడుస్తుంది. ఇక్కడ పనిచేస్తున్న వారందరూ ఎస్‌జిటి ఉపాధ్యాయులే. అదే విధంగా పలకలూరు రోడ్డులోని వాటర్ ట్యాంకుల వద్ద అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్లో ఇద్దరే స్కూల్ అసిసెంట్లు ఉన్నారు. మిగిలిన వారంతా ఎస్‌జిటిలే. పదేళ్ల క్రితం అప్‌గ్రేడ్ అయిన కెవిపి కాలనీలోని కొల్లి శారదా రౌండ్‌టేబుల్ హైస్కూల్‌లో ఇప్పటికీ నలుగురు స్కూల్ అసిస్టెంట్లే ఉన్నారు. ఇక్కడ ముఖ్యమైన గణితం ఉపాధ్యాయుడు లేరు. భారత్‌పేటలోని మున్సిపల్ హైస్కూల్లో ఒక స్కూల్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. హైస్కూల్స్‌లోపాటు అశోక్ నగర్, పాత గుంటూరు, చౌత్రా సెంటర్, పొత్తూరు వారితోట, తదితర ప్రాంతాల్లోని అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో కూడా సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. 6, 7, 8 తరగతుల బోధనకు స్కూల్ అసిసెంట్లు కావాల్సి ఉండగా అక్కడి ఎస్‌జిటిలే బోధిస్తున్నారు. ఈ విధంగా హైస్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో సబ్జెక్టు టీచర్లు లేకపోవటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందట్లేదు. అంతేకాకుండా ఎస్‌జిటిలపైనే బోధనా భారం పడుతుంది. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పాఠశాల పరిపాలనా వ్యవహారాలు కూడా విద్యాశాఖ అధికారులకే అప్పగించారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ తయారు కాకపోవటంతో తాత్కాలికంగా అయినా ఉపాధ్యాయుల సర్దుబాటు సాధ్యపడట్లేదు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సబ్జెక్ట్ టీచర్ల కొరత తీర్చటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.



దప్పుకొట్టి ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ఆట,పాటలతో విద్యార్థుల్లో సత్సంబంధాలు

పల్నాడు స్టూడెంట్స్ అండ్ యూత్ కల్చరల్ ఫెస్ట్‌లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ▸ 4లో

పింఛన్లకు రూ.110.69 కోట్లు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో 17 మండలాలు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఇతర పట్టణాల్లో పింఛన్ల పంపిణీకి సంబంధించి 2,60,192 మందికిగాను రూ.110.69 కోట్లు విడుదల అయ్యాయి. ఆగస్టు 1న ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం అదేశించింది. అలాగే పంపిణీ చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. గల నెలలో 4664 మంది గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పంపిణీ బాధ్యతలు అప్పగించారు. ఆగస్టులో సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరూ 50 -100 పింఛన్లు పంపిణీ చేసేలా కార్యాచరణ రూపొందించారు. అందుకు అనుగుణంగా ఆయా ఉద్యోగులకు వారు పంపిణీ చేయాల్సిన పింఛన్లను మ్యాపింగ్ చేస్తున్నారు. మొదటి రోజు పింఛన్ తీసుకోలేకపోయిన వారికి రెండో తేదీ పంపిణీ చేస్తారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న లబ్దిదారులు ఒకటో తేదీ నాటికి స్వగ్రామాల్లో ఉండేలా సమాచారం ఇవ్వాలని అధికారులు సచివాలయ ఉద్యోగులుకు సూచించారు.

జిల్లాలో లబ్దిదారులు, విడుదలైన సొమ్ము

నియోజకవర్గం	లబ్దిదారులు	నగదు
గుంటూరు		
తూర్పు,పశ్చిమ	58,971	రూ.25.102 కోట్లు
మంగళగిరి	48,959	రూ.21.289 కోట్లు
పొన్నూరు	36,543	రూ.15.257 కోట్లు
ప్రత్తిపాడు	32,591	రూ.13.533 కోట్లు
తాడికొండ	44,127	రూ.19.249 కోట్లు
తెనాలి	36,199	రూ.15.140 కోట్లు
ఎఆర్‌టి(హెచ్ఐవి)	2802	రూ.1.121 కోట్లు



కాజలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాశం రామారావు, ఈమని అప్పారావు తదితరులు



గుండిమెడలో కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న జొన్నా శివశంకరరావు తదితరులు

రైతాంగం నడ్డి విరిచే బడ్జెట్

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం చేసిన రైతు, వ్యకాస సంఘాల నేతలు

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నష్టం చేకూర్చేలా బడ్జెట్లో కేటాయింపులు తగ్గించడానికి నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజా గ్రామంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసిన అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగంపై కపట ప్రేమను చూపుతోందని పేర్కొన్నారు. 30 కోట్ల మందికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటే బడ్జెట్లో కేవలం 0.5 శాతం మాత్రమే నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కేటాయింపు తగ్గించడంతోపాటు వ్యవసాయ ఎరువులు, పురుగుమందులకు అందించే సబ్సిడీలను సైతం కోత విధించడం రైతుల పట్ల ప్రభుత్వానికి గల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి ఆ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 80 వేల కోట్ల కేటాయింపులు మాత్రమే చేశారని ఇందులో 20 కోట్ల పాత బకాయిలు ఉన్నాయని కేవలం 60 కోట్లు మాత్రమే ఈ సంవత్సరానికి సంబంధించి కేటాయింపులు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్రంలోని బిజెపి కంకణం కట్టుకుందన్నారు. బడ్జెట్ కేటాయింపులు మార్పులు చేసి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని రైతు రంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక కేటాయింపులు చేయాలన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి రూ.15వేల కోట్లు అప్పుకు 2లో



హారిక మృతదేహం వద్ద విషణ్ణ వదనాలతో కుటుంబ సభ్యులు

తెనాలి చేరిన జెట్టి హారిక మృతదేహం

ఈ నెల 21న అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి

ప్రజాశక్తి -తెనాలి

ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జెట్టి హారిక(25) మృత దేహం శనివారం తెల్లవారు జామున తెనాలి చేరింది. స్థానిక ఐతానగర్ కు చెందిన జెట్టి శ్రీనివాసరావు, నాగమణి దంపతుల కుమార్తె హారిక వెటర్నరీ సైన్స్ పూర్తి చేసింది. ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో ఎంఎస్ చేసేందుకు గతేడాది ఆగస్టులో అమెరికా వెళ్లింది. అక్కడి ఒక్లహోమా సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న హారిక ఈ నెల 21 కారులో ప్రయాణిస్తుండగా, ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని మరో వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. ప్రయోజకురాలిగా తిరిగి వస్తుందన్న కుమార్తె విగతజీవిగా మారడాన్ని వారు తట్టుకోలేక పోయారు. మృతదేహం రాకతో కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల రోద నలు మిన్నం టాయి. ఒకే ప్రాంత ంలో యువతీ, యువ కులు ఉన్నత చదువు లకు అమెరికా వెళ్ళి రోజులు వ్యవధిలో వేర్వేరు ప్రమాదాల్లో మత్యృాత పడటం ఆ ప్రాంత వాసులకు తీరని శోకమే మిగిల్చింది.

ఇంటర్ పూర్తిచేసిన వారికి వర్సిటీలో చదువుకునే అవకాశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఇంటర్ అర్హతతో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయము చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఇన్చార్జి రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం తెలిపారు. శనివారం 5ఏళ్ల ఇంటిగ్రేటేడ్ ఎం ఎస్ సి నానో టెక్నాలజీ కోర్సు అడ్మిషన్ బ్రోచర్ ను సి డి సి. డీన్ , విభాగాధిపతి ఆచార్య వి రవికుమార్, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, విభాగం అధ్యాపకులు డాక్టర్ గిరిధర్, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ బసవయ్య, డాక్టర్ శేఖర్, డాక్టర్ శర్మిల తో కలిసి ఆవిష్కరించారు. ఈ కోర్సుకు సంబంధించిన మొదటి విడత వెబ్ ఆప్షన్లు వెబ్ పోర్టల్ నందు 26 నుంచి 29 2024 వరకు జరుగుతయని ప్రొఫెసర్ రవికుమార్ తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 20 మంది విద్యార్థులు ఉపకార వేతనంతో కూడిన పరిశోధనా ప్రాజెక్ట్ కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. మరింత సమాచారం కొరకు 9441996596, 9491549853, 9966119781 (అధ్యాపకుల) నందు సంప్రదించాలని రవికుమార్ తెలిపారు.

అన్ని రీచ్‌ల నుండి ఇసుక సరఫరా చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని ఇసుక రీచ్‌ల నుండి ఇసుక సరఫరా చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు కోరారు. గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) తూర్పు కమిటీ స్థానిక సుద్దపల్లి డొంకలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ కళ్యాణ మండపంలో మైల ముత్యాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇసుక ఉచితంగా అందిస్తామని వాగ్ధానం చేసిందని, కానీ కొన్ని రీచ్‌లలో మాత్రమే ఇసుక సరఫరా చేస్తున్నారన్నారు. ఇసుక సరిపడా అందుబాటులో లేకపోవటంతో ట్రాక్టర్ రూ.4వేల నుండి రూ.6వేలు పలుకుతుందన్నారు. ధరలు ఎక్కువగా ఉండటంతో నిర్మాణదారులు ముందుకు రావట్లేదని, ఫలితంగా కార్మికులకు ఉపాధి దొరకట్లేదన్నారు. యూనియన్ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు, నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, క్లైయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలన్నారు. రాజధాని నిర్మాణంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిహెచ్.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.

రైతాంగం నడ్డి విరిచే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి ఇవ్వటం కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకునేలా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బి. కోటేశ్వరీ, ఆళ్ల సాంబి రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, వట్రం పూర్ణయ్య, సింహాద్రి కోటిరెడ్డి, టి బ్రహ్మయ్య, మేడా శివయ్య, ఉద్దంటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : కేంద్ర బడ్జెట్‌పై శనివారం ఉండవల్లి సుందరయ్య చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతుల నడ్డి విరిచేదిగా ఉందని విమర్శించారు. రైతాంగ సంక్షేమానికి బడ్జెట్‌లో నిధుల కోత విధించారన్నారు. దీని వల్ల సాధారణ ప్రజలతో పాటు వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతాంగానికి ఎరువులు, పురుగుమందులపై అందించే సబ్సిడీలో కోత విధించారని మండిపడ్డారు. వ్యవసాయ పనులు లేక కార్మికులు దారిద్ర్య రేఖకు దిగువకు వెళ్తున్నారని విశ్లేషించారు. ప్రభుత్వ విధానాల వల్ల కౌలుదారులు నష్టాలు పాలవుతున్నారని చెప్పారు. తెలంగాణ చేసిన విధంగా రాష్ట్రంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాజధాని అధ్యక్షులు కె.ఈశ్వరరెడ్డి, బి.వీరాస్వామి, టి.బక్కిరెడ్డి, కోటేశ్వరరావు, ఈమని రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని నడ్డి విరిచే విధంగా ఉందని, రైతాంగ వ్యతిరేక బడ్జెట్ను వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిరసన కార్యక్రమం ఎంటిఎంసీ పరిధిలోని గుండె మెడ



ఉండవల్లిలో నిరసన

గ్రామంలో జరిగినది. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని నడ్డి విరిచే ఉందన్నారు. ఈ బడ్జెట్ వలన యావత్ రైతాంగానికి కాక, సామాన్య ప్రజలపై భారం పడుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా రైతులకు పెట్టుబడి మొత్తం పెరగడం, ఆదాయం మాత్రం తక్కువగా ఉంటుందన్నారు. ఇప్పటికే రైతాంగానికి ఎరువు కట్టలు, పురుగుమందులు ఇంకా రైతాంగానికి అందించే సబ్సిడీ మొత్తం కూడా కోత విదించారని ఆయన దుయ్యబట్టారు. దీనిపరివేసానమే గ్రామీణ జీవితాల్లో ప్రభావం ఉంటుందనీ, వ్యవసాయ పనులు లేక కార్మికులు దారిద్రానికి దిగు రేకు వెళ్తారని ఆయన అన్నారు. అలాగే కౌలుదారులు నష్టాల పాలవుతారు కనుక కేంద్ర ప్రభుత్వానికి తెలియపరచాలని ఉద్దేశంతోనే ఈ బడ్జెట్ ప్రతులను దహనం చేయటం జరిగిందన్నారు. అలాగే తెలంగాణలో రైతు రుణమాఫీ ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రవేశ పెట్టాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల కృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కీర్తి చేకూరికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర కమిషనర్‌గా పూర్తి సంతృప్తిగా విధులు నిర్వహించానని, అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేశానని ఏపి ట్రాన్స్‌కో జెఎండిగా బదిలీ అయిన కీర్తి చేకూరి అన్నారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కీర్తి చేకూరికి అధికారులు, ప్రజా ప్రతినిధులు వీడ్కోలు, అభినందన సభ నిర్వహించారు. జిఎంసి అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో కీర్తి చేకూరి మాట్లాడుతూ కమిషనర్‌గా అధికారులు, ప్రజా ప్రతినిధులు నగర అభివృద్ధికి ఎంతగానో సహకరించారని, ప్రధానంగా రోడ్ల విస్తరణ, కాలనీల్లో పార్కుల అభివృద్ధికి కృషి చేశామన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించడం తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని అందించిందన్నారు. సాధారణ ఎన్నికలు కూడా ఏవిధమైన అవాంతరాలు లేకుండా ద్విగిజయంగా చేపట్టామన్నారు. గుంటూరు నగర ప్రజలు చైతన్యవంతంగా ఉంటారని, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడంలో ముందుంటారన్నారు. రానున్న కాలంలో గుంటూరు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కీర్తి చేకూరి ఎన్నికల్లో ఎంతో సమర్థవంతగా పనిచేశారని అన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందిగా అండగా నిలవడం ఆమె నైజం అని అన్నారు. అర్బన్ ఎస్‌పి పి.సతీష్‌కుమార్ ప్రసంగించారు.



కీర్తి చేకూరికి అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు అందించి కీర్తి చేకూరికి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఇంచార్జి కమిషనర్ శ్యాం సుందర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌ఓ మధుసూదన్, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సలహాదారులు బ్రష్టుపట్టించారు : డొక్కా

ప్రజాశక్తి - తుళ్లూరు

జగన్ మోహన్ రెడ్డి నియమించుకున్న పనికి మాలిన సలహాదారులు రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారని టిడిపి నాయకులు,మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్యం పై నమ్మకం ఉంటే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, మంత్రులు,ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు అపాయింట్మెంట్ ఇవ్వని జగన్మోహన్ రెడ్డి రెండున్నర గంటలు ఇంట్లో కూర్చుని అబద్ధాలు చెప్పాడని అన్నారు. శనివారం మండలంలోని వెంకట పాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీని రాకుండా ప్యాలెస్ లో కూర్చుని ప్రెస్ మీట్ పెట్టడం సరికాదన్నారు. అసెంబ్లీ మీద, రాజ్యాంగం మీద ఆయనకు నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. కల్కి సినిమాలో కాంప్లెక్స్ లో కమాండర్ వద్ద నుంచి అన్ని కార్యక్రమాలు జరుగుతాయని, ఆ సినిమాలో లాగానే ప్యాలెస్ లో అన్ని జరుగుతాయని అన్నారు. నేరాలు-ఘోరాలు అక్కడ జరుగుతాయని ఆ దుర్మార్గాల్లో నేను కూడా ఒకడిని అన్నారు. నాకు ప్రత్యక్షంగా పాత్ర లేకపోయినా చూశాను కదా..అన్నారు. దుర్మార్గాలు చేసే వ్యక్తి సజ్జల రామకష్ణారెడ్డి అని అన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి కాంప్లెక్స్ నుంచి బయటకు వచ్చి ప్రజలతో కలిసి పని చేయాలని హితవు పలికారు.

కెఎల్ యు విద్యార్థులకు పోర్చుగల్ యూనివర్శిటీ ఆచార్యుల బోధన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఉమ్మడి పరిశోధన సహకార కార్యాచరణలో భాగంగా పోర్చుగల్ కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కోయింబ్రా నుండి ప్రముఖ ఆచార్యులు డాక్టర్ ఫిలిప్ ఫెర్నాండెజ్, డాక్టర్ మాన్యువల్ ఆంటోనియో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీని సందర్శించి మెకానికల్ విభాగ విద్యార్థులకు ఒక వారం రోజుల పాటు పాఠ్యాంశాలను భోదించారని విదేశీ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు శనివారం తెలియజేశారు. అద్యాపకుల మార్పిడి ఒప్పందంలో బాగంగా తమ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడంతో పాటు అంతర్జాతీయ పరిశోధన సహకారాలను ప్రోత్సహించడానికి కెఎల్ యూనివర్శిటీ చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఇది ఒక భాగమన్నారు. యూనివర్సిటీ ఆఫ్ కోయింబ్రా సందర్శన సందర్భంగా డాక్టర్ ఫిలిప్ ఫెర్నాండెజ్, డాక్టర్ మాన్యుయెల్ ఆంటోనియో పరిశోధన కార్యకలాపాల పరిధిని మెరుగుపరచడంతోపాటు పిహెచ్ డి పండితులు, అధ్యాపక సభ్యులతో లోతైన పరిశోధన పరస్పర చర్యలతో పాటు డిజైన్‌పై ప్రత్యేక కోర్సును అందించారని అన్నారు. విద్యార్థుల్లో పరిశోధనా జిజ్ఞాసను పెంపొందించే ఉద్దేశంతో కేఎల్‌యూలోని రీసెర్చ్ స్కాలర్‌లు, విద్యార్థులతో సంభాషించేందుకు విదేశాల్లోని వివిధ భాగస్వామ్య విశ్వవిద్యాలయాల సందర్శన ఆచార్యుల కోసం కేఎల్ యూనివర్సిటీ ప్రతి ఏడాది భారీ మొత్తంలో ఖర్చు చేస్తుందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారథి వర్మ తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ ప్రియరంజన్ శర్మ సహ పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేసిన కృషిని అభినందించారు. అనంతరం కెఎల్ యు విద్యార్థులకు పాఠ్యాంశాలను భోదించిన యూనివర్సిటీ ఆఫ్ కోయింబ్రా ఆచార్యులు డాక్టర్ ఫిలిప్ ఫెర్నాండెజ్, డాక్టర్ మాన్యుయెల్ ఆంటోనియోలను ఘనంగా సత్కరించారు.

కెఎల్ యులో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ :దేశ విదేశాల్లో స్థిరపడిన కెఎల్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు 25 ఏళ్ల తరువాత ఒక్క చోటకు చేరారు. పూర్వ విద్యార్థుల పలకరింపుతో కెఎల్ విశ్వవిద్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. 1995-1999వ సంవత్సరంలో కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ చదివి పాసయిన పూర్వ విద్యార్థులందరూ సిల్వర్ జూబిలీ వేడుకలను పూర్వ విద్యార్థుల సంభదాల విభాగం కెఎల్ యూనివర్శిటీ శనివారం ఘనంగా నిర్వహించింది. సిల్వర్ జూబిలీ వేడుకలకు పూర్వ విద్యార్థుల సంభందాల డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య కన్వీనర్ గా వ్యవహరించారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు లు పూర్వ విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడం తమ కర్తవ్యమన్నారు. తమ వర్శిటీలో చదివిన వారు ఐబిఎం, హెచ్ సిఎల్, ఇన్ఫోసిస్, టిసిఎస్, బ్యాంక్ ఆఫ్ అమెరికా :.ఇ.లైట్ నీస్ వంటి ప్రముఖ కంపెనీలను నడిపే స్థాయికి ఎదిగి తాము చదువుకున్న పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కల్ యులో చదివిన వారందరూ ఇంకా ఇంకా ఉన్నత శిఖరాలు అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. కన్వీనర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య మాట్లాడుతూ తమ విన్నపం మేరకు పూర్వ విద్యార్థులందరూ కెనడా, అమెరికా వంటి పలు దేశాల నుండి తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాల నుండి తరలివచ్చినందుకు పూర్వ విధ్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కెఎల్ యులో ప్రతీ ఏడాది పాసవుతున్న విద్యార్థులకు కూడా అవసరమైన సమయాలలో సహకారం అందించాలని ఆమె కోరారు.



ఇంజక్షన్ వికటించి గొర్రెల కాపరి మృతి

ప్రజాశక్తి- వినుకొండ

ఇంజక్షన్ వికటించి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన నూజెండ్ల మండలం రవారంలో శనివారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుర్రిపాలెం గ్రామానికి చెందిన తాటి శ్రీను (32) కాలికి కురుపు గడ్డ రావడంతో గత రెండు రోజులుగా బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు శుక్రవారం రవ్వారంలోని ఆర్ఎంపి డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి వద్దకు వెళ్లాడు. శ్రీను కాలికి ఉన్న కురుపు గడ్డను చూసి చిన్నదేగా తీసేస్తే పోతుందని దానిని తొలగించి ప్రాథమిక చికిత్స చేసి ఇంటికి పంపాడు. ఆ తర్వాత కాలు తీవ్రంగా నొప్పి చేయడంతో శనివారం ఉదయం ఆర్ఎంపి వద్దకు వెళ్లగా నొప్పి తగ్గేందుకు ఇంజక్షన్ చేశాడు. ఇంజక్షన్ చేసిన నిమిషాల వ్యవధిలోనే శ్రీనుకు ఒంటిపై దదుర్లు, వాంతులు, శరీరమంతా చెమటలు పట్టి ఇబ్బంది పడుతుండడంతో అతని కుటుంబ సభ్యులు శ్రీనుని వెంటనే వినుకొండకు తరలించారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులో ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లగా అప్పటికే శ్రీను మృతి చెందినట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు



మృతుడు తాటి శ్రీను

సంతానం ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న వినుకొండ రూరల్ సిఐ సుధాకర్ ఎస్ఐ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీను భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. భార్య ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆర్ఎంపి డాక్టర్ మల్లికార్జున రెడ్డి చేసిన ఇంజక్షన్ తో తన భర్త చనిపోయాడని రోదిస్తూ చెప్పింది. కాలం చెల్లిన (ఎక్స్పైరీడ్) ఇంజక్షన్ చేయడం వల్లే వల్లే చనిపోయాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తన భర్త మరణానికి కారకుడైన ఆర్.ఎం.పి వైద్యుడిపై చర్యలు తీసుకుని తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదిలక్ష్మి కోరింది.

ఎమ్మెల్యే పరామర్శ

అసమర్ధ వైద్యంతో కూలి పనులు చేసుకునే గొర్రెల కాపరిని బలి తీసుకున్న ఆర్ఎంపి మల్లికార్జున రెడ్డి పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న శ్రీను మృతదేహాన్ని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు నిబంధనలకు విరుద్ధంగా కురుపు గడ్డ తొలగించడం, ఇంజక్షన్ చేయడంతో వికటించి చనిపోవడం జరిగిందన్నారు. ఆర్.ఎం.పి అసమర్థ వైద్యంతో పేద రైతు కూలీ ప్రాణం పోయి భార్య, నలుగురు పిల్లలు అనాధలు అవడానికి కారకుడయ్యాడని, శ్రీను మరణానికి కారకుడైన అతనిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరామర్శించిన వారిలో జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, మండల టిడిపి అధ్యక్షుడు మీసాల మురళీకష్ణ యాదవ్, టిడిపి నాయకులు గురునాథం, ఎస్.బ్రహ్మయ్య,ఆర్.వీరాంజనేయరెడ్డి, జి.బాబు, జి.ఆంజనేయులు పాల్గొన్నారు.

హుండీ చోరీ

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెంలోని శివాలయం దేవస్థానంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దేవుని హుండీని దొంగలు చోరీ చేశారు. ఉదయాన్నే దేవాలయం తలుపులు తీసి ఉండటానికి గమనించిన గ్రామస్తులు దేవాలయం కమిటీ వారికి తెలియజేశారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో దేవాలయం కమిటీ ఫిర్యాదు చేశారు.

దాడి కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

స్వల్ప వివాదం నేపథ్యంలో మూకుమ్మడిగా ఇరువురు యువకులపై దాడి చేసిన ఘటనలో ఆరుగురు నిందితులను పట్టణ త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ ఎం.రమేష్ వివరాలను వెల్లడించారు. ఐతానగర్ కు చెందిన దోమ రాకేష్ పై పట్టణ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందని, ఆ కేసులో ఫిర్యాదైన యడ్లలింగయ్య కాలనీకి చెందిన తలవరస విజయ్ బాబు అలియాస్ అప్పును దోమ రాకేష్ పలుమార్లు ఫోన్ చేసి కేసు రాజీకి రావాలని కోరాడు. దీనిపై ఆగ్రహించిన విజయ్ బాబు ఈ నెల 21న రాకేష్, అతడి స్నేహితుడైన ఏడు కొండలు సుల్తానాబాద్ సుందరయ్యనగర్‌లో ఉన్నట్లు తెలుసుకుని, తనతో పాటు ఐదుగురు స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లి రాకేష్, అతడి స్నేహితుడు ఏడుకొండలుపై విచక్షణారహితంగా దాడి చేశారు. దాడిలో రాకేష్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ప్రధాన నిందితుడైన విజయ్ బాబుతో పాటు దాడిలో పాల్గొన్న అతడి స్నేహితులు యడ్లలింగయ్య కాలనీకి చెందిన శివ కుమార్, ముత్యాల విజయ్, ఇందిరా కాలనీకి చెందిన ఊట్ల భార్గవ్, సుల్తానాబాద్ సుందరయ్య నగర్‌కు చెందిన శెట్టి నాని, ఐతానగర్‌కు చెందిన కొత్తపల్లి కోటేశ్వరావును శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. ఆరుగురు నిందితులలో ఏ-1 ముద్దాయి తలశిల విజయ్‌బాబు అలియాస్ అప్పు, ఏ-5 ముద్దాయి శెట్టి నానిపై ఒక్కొక్కరిపై 10కి పైగా పాత కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇటువంటి దాడులకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేదిలేదని రౌడీషీట్ ఓపెన్ చేయడంతో పాటు వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని, అవరమైతే వారిని నగరబహిష్కరణ చేసేందుకు కూడా వెనుకాడబోమని డిఎస్పీ స్పష్టం చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-నకరికల్లు : పురుగుల మందు తాగి వివాహిత మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేజర్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నాగేంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం చేజర్ల గ్రామానికి చెందిన ఉప్పు. కోటేశ్వరరావు, కృష్ణవేణి భార్య భర్తలు. వారికి ఒక కుమారుడు, కుమార్తె. కొంతకాలంగా కుమారుడికి అనారోగ్యంగా ఉండడంతో చాలామంది దగ్గర అప్పుగా డబ్బులు తీసుకుని వైద్యం చేయించారు. అయితే, అప్పులు ఇచ్చినవాళ్లు ఇంటి దగ్గరకు వెళ్లి తమ డబ్బులు విషయం అడగడంతో మనస్థాపం చెందిన ఆమె పురుగుల మందు తాగింది. ఆమెను కిత్స కోసం నరసరావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం కృష్ణవేణి మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మాచర్ల

నాగార్జునసాగర్ విహారయాత్రకు వచ్చి మాచర్ల మండలం, తాళ్ళపల్లి గ్రామ సమీపంలో కుడి కాలువలో పడి గల్లంతైన యువకుడు శెట్టి గోపి(32)మృత దేహం శనివారం బోగ్గవాగు రిజర్వ్యయర్‌లో లభించింది. పొన్నూరు పట్టణానికి చెందిన గోపి గుంటూరు మార్కెట్ యార్డ్‌లో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. స్నేహితులతో కలిసి నాగార్జునసాగర్ విహారయాత్రకు వచ్చిన గోపి తిరుగు ప్రయాణంలో తాళ్ళపల్లి సమీపంలో సాగర్ కుడికాలువలో స్నానానికి దిగాడు. ప్రవాహ ఉధృతి అధికంగా ఉండటంతో గోపి కొట్టుకుపోయాడు. మృతదేహం బోగ్గవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో లభించింది. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

ఆట,పాటలతో విద్యార్థుల్లో సత్సంబంధాలు

పల్నాడు స్టూడెంట్స్ అండ్ యూత్ కల్చరల్ ఫెస్ట్‌లో వక్తలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రక్కవారితో సంబంధం లేకుండా సెల్ ఫోన్లతో పిల్లలు కాలక్షేపం చేస్తూన్న ఈ సమయంలో ఇటు వంటి కల్చరల్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సత్సంబంధాలు ఏర్పడతా యని వక్తలు తెలిపారు. శనివారం చిలకలూరి పేటలోని గ్రాండ్ వెంకటేష్ కన్వెన్షన్‌లో జెవివి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో 'పల్నాడు స్టూడెంట్ అండ్ యూత్ కల్చరల్ ఫెస్ట్-24' ఘనంగా నిర్వహించారు. ముం దుగా ఫెస్ట్‌ను ఎమ్మెల్యే పుల్లారావు ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో కలసి డప్పుకొట్టి ప్రారం భించారు. ముందుగా సినీ విప్లవ గీతాల పోటీ జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహిం చారు. ఆనంతరం క్లాసికల్ జానపద నృత్య పాటల ఫోటీలు, క్లాసికల్ గ్రూప్, మార్షల్ ఆర్ట్స్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. పోటీలలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు, నియోజకవర్గ స్థాయిలో ఉన్న స్కూల్స్ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా తోకల కోటేశ్వరరావు, బెల్లంకొండ భార్గవి, ఆళ్ల నాగతులసి శ్యామల, చుక్కా వినిసెంట్ పాల్, కె.వి.మంగ రావు వ్యవహరించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లతో పాటుగా విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు నూతలపాటి కాళిదాసు అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య మంచి నాయకత్వ లక్షణాలు ఆటపాటలతో మెరుగౌతాయన్నారు. మీ గూర్చి 24 గంటలు ఆలో చించే గొప్ప నాయకులు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ప్రపంచం మొత్తం ప్రస్తుతం అభివృద్ధిలో ముఖ్యంగా యువత ఉపాధి, ఉద్యోగాలు, వారి అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నాలను చూస్తోందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు మాట్లాడుతు ఇటువంటి కల్చరల్ ప్రోగ్రామ్స్ ద్వారా యువతలో ఉత్సహం పెరుగు తుందన్నారు. ప్రస్తుతానికి క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వ హయాంలో యుతకు 16,347 ఉద్యోగాల భర్తీకి మోగా డి.ఎస్.సి ఫైల్ పై మన ముఖ్యమంత్రి ప్రమాణ స్వకారం రోజు మొదటి సంతకం పెట్టటం నిరుద్యోగులకు శుభ పరిణామా మన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను నరసరావు పెటలో షుమారుగా రూ.3 కోట్లతో పల్నాడు విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించే కార్యక్రమం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గుంటూరు విజయ కుమార్, వై రాధా కృష్ణ, ఆంజనేయ రాజు, తిరుపతి స్వామి, దార్ల బుచ్చిబాబు, పెరుబోయిన వెంకటేశ్వర్లు, సాతులూరి లూథర్, టి. ప్రతాప్ రెడ్డి, బి.కోట నాయక్, జె.రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ, ఎస్.ఎఫ్.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు









జీతాలు పెంచాలని పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని కోరుతూ ఎంపీడీవో మల్లేశ్వరికి, మేజర్ పంచాయతీ పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కి పెదకూరపాడు పారిశు ధ్య కార్మికులు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సం దర్భంగా కార్మికులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్నామని, ఖర్చులు కూడా పెరిగాయి కనుక పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరారు.



ఎపి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో

300 మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 6వ రోజైన శనివారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఇసిఓ క్లబ్ ఫర్ మిషన్ లైఫ్, స్కూల్ న్యూట్రిషన్ డే ను విజయవంతంగా నిర్వహించి , పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పం డ్లు, పూలు, ఔషధ గుణాలు ఉన్న సుమారు 300 మొక్కలు నాటారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఈపూరు



ప ర్యా వ ర ణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎంపీడీవో ఏవి రంగ నాయకులు అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రం ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏవి రంగనాయకులు మాట్లాడారు. అనంతరం ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్, ఏపీవో లక్ష్మణ్, ప్రధానో పాధ్యాయులు ఎన్.రామకృష్ణారెడ్డితో కలిసి ఎంపీడీవో మొక్కలను నాటారు.

'ఆధార్' మార్పులు చేర్పులకు ప్రత్యేక క్యాంప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



న ర న రా వు పే ట మండలం లింగంగుంట్ల-2 సచివాలయంలో రెండు రోజులుగా నిర్వహించిన క్యాంప్ లో 74 మంది ఆధార్ అప్‌డేట్ చేయించుకున్నట్లు పంచాయతి కార్యదర్శి కెవి శివప్రసాద్ తెలిపారు. ఈ క్యాంపు లోఎన్ రోల్ మెంట్ 0' నుంచి 5' ఏళ్ల లోపు పిల్లలకు చేయటం జరిగిందన్నారు. ఇంటి డోర్ నెంబర్ లు, అడ్రస్సులు ఆధార్ లో మార్పు చేసినట్లు చెప్పారు. ఆధార్ క్యాంపు లో ప్రజలకు సేవలును అందిస్తున్న వారిలో సచివాలయ సిబ్బంది బ్రహ్మయ్య, సుబ్బయ్య,. గోవర్ధన్, శ్రీలక్ష్మి, పార్వతి, కోటేశ్వరరావు ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2.3 నెలలుగా పట్టణ వాసులకు ఏర్పడిన తాగు నీటి సమస్యకు చరమగీతం పాడనున్నానని, పట్టణ వాసులకు తాగునీటి సమస్య లేకుండా చేయడమే తన ప్రథమ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం నాడు అన్నారు. స్థానిక పాత, కొత్త తాగునీటి చెరువు వద్ద మోటార్ల ద్వారా నీటిని నింపుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. చిలకలూరిపేటలో తాగునీటి సమస్యను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. 5 టిఎంసిల నీరు పట్టణ వాసుల తాగునీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టిఎంసి ల నీరు అదనంగా కావాలని అడిగి, వారిని ఒప్పించడం జరిగిందన్నారు. గత బుధవారం నుండి మొదలైన నీటి విడుదల వచ్చే నెల 6 వరకు కొనసాగుతుందన్నారు. ఇకపై పట్టణం లోని మెరక ప్రాంతాల్లో కూడా తాగునీటి సమస్య లేకుండా నీటి పరి మాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధి కారులను ఆదేశించారు. అంతేకాకుండా ఎన్టీఆర్ సుజల ద్వారా రూ.2 కే మినరల్ వాటర్ ను ఆగష్టు 15 వ తేదీ నుంచి 25 అవుట్ లెట్ ద్వారా ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగు తున్నాయన్నారు. టిడ్కో నివాస గృహాలవిషయంలో కూడా ప్రత్యేక పర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో భాగం గానే పట్టణ సి.ఐ. రమేష్ పల్లె నిద్ర చేయమని ఆదేశించినట్లు చెప్పారు. త్వరలో తాను కూడా స్వయంగా టిడ్కో గృహాల వద్ద పల్లె నిద్ర చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు పాల్గొన్నారు.


సాగర్ నీళ్లతో చెరువు నింపే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

ఎమ్మెల్యేకు కొండవీడు కోట అభివృద్ధి కమిటీ వినతి

ప్రజాశక్తి-యడ్లపాడు

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని కలిసి కొండవీడు కోట అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించామని, అసంపూర్ణంగా మిగిలిన కార్య క్రమాలను త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ప్రాచీన కాలంలో నిర్మించిన దేవాలయాల్లో ఒక టైన శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వ హించి నిలిపివేశారని, తక్షణమే పునర్నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మె ల్యేను కోరినట్లు పేర్కొన్నారు. కాటయ్య వేముని వ్యాఖ్యానంతో కూడిన కాళిదాస శాకుంతలాన్ని కొండవీడు హెరిటేజ్ సొసైటీ పునర్ ముద్రణ చేయిస్తోందని, ఇది రానున్న రెండు వారాల్లో కొండవీడులో ఆవిష్కరించేందుకు ఎమ్మెల్యే అంగీకరించినట్లు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారి పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


విద్యార్థినిలకు వ్యాధి నిరోధక టీకా ఇస్తున్న వైద్యులు

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పల్నాడు జిల్లా డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్.పద్మావతి పరిశీ లించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. హాస్పిటల్ లో రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మండలంలో పరగటిచర్ల, సంతగుడిపాడులలో పర్యటించారు. పరగటిచర్లలో విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సంతగుడిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గల హాస్టల్ ను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు గురించి వారిని అడిగి తెలుసు కొన్నారు. వసతి గృహంలో ఉన్న ఏళ్ళు దాటిన విద్యార్థినీలకు రోగనిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.గీతాంజలి, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ రేవతి బాయి పాల్గొన్నారు.

డమేరియాపై అవగాహన

ప్రజాశక్తి- వినుకొండ



ఏ న ం గ ం పా లె ం గ్రామ ప ంచాయ తిలో ని స్టాఫ్ డయేరియా అవ గాహన సదస్సులు సర్పం చి మాదినేని వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ జల జీవన్ మిషన్, ఓడిఎఫ్ ప్లస్ జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒడియా ప్లస్ ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించుకుని వాటిని వినియోగించుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులైన డయేరియా వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. టిడిపి నాయకులు ఆంజనేయులు,ఉపసర్పంచ్ గుమ్మ రామాంజమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆర్. నరసయ్య పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌లో తక్షణం తూటికాడను తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

గుంటూరు ఛానల్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటి కాడను వెంటనే తొలగించి సాగునీటి సమస్య లేకుండా రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం, కాజా గ్రామంలో గుంటూరు ఛానల్ ను శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు కేటాయిస్తున్నాం అంటూ కాలయాపన చేయకుండా గుంటూరు ఛానల్లో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క, తూటి కాడ ను తొలగించి పూడికలు తీయాలని డిమాండ్ చేశారు. తద్వారా రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సాగునీటి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనేక మండలాలకు సాగునీటిని అందించే పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ పూర్తిచేసి వాడుకంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గుంటూరు నుండి పర్చూరు వరకు ఛానల్ ను పొడిగించేందుకు నిధులు కేటాయించాలన్నారు. నల్లమడ ఆధునీకరణ కోసం నిధులు కేటాయించాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, బి. కోటేశ్వరీ, ఆళ్ల సాంబి రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, వట్రం పూర్ణయ్య, సింహాద్రి కోటిరెడ్డి, టి బ్రహ్మయ్య, మేడా శివయ్య, ఉద్దంటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



కాజ వద్ద తూటుకాడతో నిండిన గుంటూరు ఛానల్ పరివీలిస్తున్న పాశం రామారావు తదితరులు

31న మహిళా పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో మిగిలి ఉన్న సీట్లు స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలీసెట్ రాయకపోయినా స్పాట్ అడ్మిషన్ల కోసం ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, కమర్షియల్, కంప్యూటర్ ప్రాక్టీస్, అప్పెరల్ డిజైన్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులలో తక్షణ ప్రవేశాలకు షెడ్యూలు ప్రకటించినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు కళాశాల నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు పదో తరగతి మార్కుల జాబితా, నాల్గవ తరగతి నుండి పదో తరగతి వరకూ స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణపత్రం, టిసి, ఇడబ్ల్యూఎస్ సర్టిఫికెట్, 6 పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు ఒరిజినల్‌తోపాటు మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో ఈనెల 31న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా సీటు పొందిన వారు దాదాపు రూ.6500లు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంబీఏ, ఎంసీఏ సెల్ఫ్ సపోర్టు కేటగిరీకి

29న ప్రవేశాల కౌన్సిలింగ్

ప్రజాశక్తి-ఏఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ సపోర్టు కేటగిరి లో ఎంబీఏ జనరల్, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలకు యూనివర్సిటీ నిర్వహించిన ఐసెట్ లో ర్యాంకులు సాధించిన వారికి ఈనెల 29వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి. అనిత తెలిపారు. ఎంబీఏ లో 10, ఎంసీఏలో 10 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఏఎన్ యూ ఐసెట్లో ర్యాంకుల సాధించిన వారికి ఇప్పటికే సమాచారం అందించామని సమాచారం పొందిన వారు కౌన్సిలింగ్ తేదీన ఉదయం 9:30 గంటలకల్లా యూనివర్సిటీలోని పీజీ ప్రవేశాల కార్యాలయం కు చేరుకోవాలని ఆమె తెలియ జేశారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధవ పత్రాలైన ట్రాన్సుర్ సర్టిఫికేట్, ప్రొవిజినల్ సర్టిఫికేట్, మార్కుల జాబితాలను వెంట తీసుకొని రావాలని డాక్టర్ అనిత సూచించారు.

అవోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవోపా కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో నీట్, ఎంసెట్, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వమించారు. ఆయా విద్యార్థులకు మట్టుపల్లి రవికుమార్ రూ.1 లక్ష విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించారు. అవోపా రాష్ట్ర అధ్యక్షులు తడవర్తి రాంబాబు పాల్గొని విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యా ర్థులు మధ్యలో చదువు ఆగిపోకుండా ముందు కెళ్లటానికి ఆగస్టు 25న రూ.20 లక్షల విలువైన స్కాలర్ షిప్‌లు అందిస్తున్నట్లు చెప్పారు. అవోపా రాష్ట్ర కార్యదర్శి రాచపూడి సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా సమాజానికి అవసరమైన విద్య, వైద్య సదుపాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, నంబూరు శివనాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చింతా కృష్ణారావు, నగర కార్యదర్శి రాధాకృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ మద్ది సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా పురస్కారం అందుకున్న విద్యార్థులతో అవోపా ప్రతినిధులు

వీసి గంగాధరరావును కలిసిన పాలకమండలి సభ్యులు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ నూతన ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావును పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం ఇన్చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, పాలకమండలి సభ్యులు ఆచార్య సిహెచ్. స్వరూపారాణి, డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, డాక్టర్ జోత్న కుమారి, ప్రొఫెసర్ సుమంత్ కుమార్, ప్రొఫెసర్ జగదీష్ నాయక్, డాక్టర్ సాహెద అక్తర్, డైసీ లు కలిసి గంగాధర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీసీ గంగాధరరావు తో పాటు నూతన ఇంచార్జ్ రెక్టర్, ఇన్చార్జి రిజిస్ట్రార్లుగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, ప్రొఫెసర్ జి. సింహాచలం లను పాలకమండలి సభ్యులు సన్మాని ంచారు.

ఆరు నెలల్లో 500 గేదెల అపహరణ

పోలీసులు పట్టించుకోవాలని బాధితుల ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో గేదెల దొంగతనాలు ఎక్కువయ్యాయి. గత 6 నెలలుగా సుమారు 500 గేదెలు అపహరణకు గురయ్యాయి.పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందంటూ గేదెల యజమానులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం అర్ధరాత్రి 2 గంటల నుంచి ఆందోళనకు దిగారు. రాజధానిలోని వెంకటపాలెం, మందడం, ఐనవోలు, అనంతవరం, రాయపూడి, శాఖమూరు తదితర గ్రామాలకు చెందిన 70 మంది గేదెల యజమానులు ఆందోళన అనంతరం తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు మరోసారి ఫిర్యాదు చేశారు. తాము పేదలమని, రాజధాని నిర్మాణానికి వ్యవసాయ భూములు ఇవ్వడంతో కూలి పనులు లేకుండా పోయాయని, గేదెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని గేదెల యజమానులు వాపోయారు. లక్షా 10 వేల రూపాయల విలువ చేసే గేదెలను దొంగిలిస్తున్నారని ఐనవోలు గ్రామానికి చెందిన రామకోటమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గేదెలను దొంగతనంగా ఆటోల్లో ఎక్కించి తరలిస్తున్న కొంతమందిని పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే వారిని విడిచిపెట్టారని మండిపడ్డారు. తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధితులమంతా కలిసి ధర్నా చేస్తామని చెప్పారు. గేదెల యజమానుల ఆందోళనపై సిఐ అనూరాధ మాట్లాడుతూ గేదల యజమానుల నుంచి ఫిర్యాదులు అందాయని, దొంగతనాలపై ప్రాథమిక విచారణ జరుపుతున్నామని చెప్పారు.పై అధికారులకు నివేదించి వారి సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



తుళ్లూరు పోలీసు స్టేషన్ వద్ద గేదెల యజమానుల ఆందోళన

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి మంగళగిరి

ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోని పరిష్కరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. శనివారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళగిరి ఎయిమ్స్ ఆటో వర్కర్స్ సిఐటియు మహాసభ జరిగింది. ఈ సభకు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎంవి సుబ్బారావు అధ్యక్షత వహించారు. శివాజీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్టాల వలన ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని అన్నారు. వాగ్దానాల మేరకు అమలు చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా వివి జవహర్లాల్, అధ్యక్షులుగా షేక్ కాజా, ఉపాధ్యక్షులుగా గాలి దేవ సహాయం, షేక్ రషీద్, ప్రధాన కార్యదర్శిగా ఎం వి సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా జిలాని, మౌలా సాహెబ్, కోశాధికారిగా బి కోటేశ్వరరావు, సభ్యులుగా షేక్ వలి, షన్ను, సాధిక్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ పాల్గొన్నారు.





హెచ్‌పి సరికొత్త ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తన రిటైల్ అవుట్‌లెట్ కస్టమర్ల కోసం ఈ వినూత్న ప్రచారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. శనివారం గుంటూరు నగరంలోని పద్మావతి ఫిల్లింగ్ స్టేషన్‌లో 'ఫిల్, స్పిన్ అండ్ విన్' అనే సరికొత్త ప్రచారాన్ని సౌత్ సెంట్రల్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ బెన్నీసిథామస్, విజయవాడ రీజనల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆదిత్యఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ కూల్ క్యాంపెయిన్ విజయవంతంగా ముగిసిందన్నారు. సరికొత్తగా ప్రవేశపెట్టిన ఫిల్, స్పిన్ అండ్ విన్ కార్యక్రమం ద్వారా కస్టమర్ల మద్దతుతో పాటు సంస్థ సానుకూల మార్పును ప్రేరేపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం సమ్మర్ కూల్ క్యాంపెయిన్ విజేతలకు మొబైల్స్ 6, లాప్‌టాప్‌లు 6, హిరో బైక్స్ 6 అందజేశారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

7న అమృత్‌సర్‌లో ఓబిసి జాతీయ మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు :దేశంలో ఓబీసీల సమస్యలు, రాజకీయ భవిష్యత్తుపై చర్చించేందుకు మండల్ డేను పురస్కరించుకొని ఆగస్టు 7న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో నిర్వహిస్తున్న 9వ జాతీయ ఓబిసి మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చుట్టుగుంట సెంటర్‌లో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల సమస్యలను కేంద్రంలోని పాలకులు పట్టించుకోవట్లేదన్నారు. అటు బిజెపిగానీ, గతంలో కాంగ్రెస్‌గానీ మండల్ కమిషన్ సిఫార్సుల అమలును పూర్తిగా విస్మరించాయన్నారు. అదే విధంగా కులగణన చేస్తామని వాగ్ధానం చేసిన కేంద్రం దానిని విస్మరించిందన్నారు. మరోవైపు రాష్ట్రంలోనూ గత ప్రభుత్వం కుల గణనకు అవసరమైన పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయలేదన్నారు. నూతన ప్రభుత్వమైనా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. జాతీయ మహాసభలకు కేంద్ర మంత్రులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు మహాసభకు హాజరు కానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లే శ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, కె.హనుమంతు, పి.మహేష్, శివరాం బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులపై దాడులు సరికాదు

ప్రజాశక్తి-గుంటూరు :వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం, 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఈదా సాంబిరెడ్డిపై టిడిపి వర్గీయులు దాడి చేయగా నగరంలోని సాయి భాస్కర్ హాస్పిటల్ నందు చికిత్సపొందుతున్న ఆయనను మేయర్ శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసిపి నేతలు, సానుభూతి పరులే లక్ష్యంగా దాడులు చేయటం బాధాకరం అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని, తక్షణమే ఆపివేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ అంజిరెడ్డి, కాల్వపల్లి సాంబిరెడ్డి, కన్నా హనుమంతరావు, తుమ్మా మర్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు లో పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల పరిషత్ ఎంపీడీవో మల్లేశ్వరి ఆధ్వర్యంలో శనివారం పెదకూరపాడు పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పారిశుద్ధ్యం పనులు, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా గ్రామంలోని అపరిశుభ్రత ప్రాంతాలలో పూర్తిగా పారిశుద్ధ్యం పరిశుభ్రత నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ సిబ్బంది అందరూ పనిని ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీని నిర్వహించారు.ఈవో పి ఆర్ డి ఐయినంపూడి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీలు ఎన్ ఎస్ రెడ్డి,రమేష్ బాబు,శివ బాబు, ప్రకాష్, రెహమాన్, జ్ఞానేంద్ర,ఉస్మాన్,సుభాని, అనుముల వెంకట్రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

పెదకూరపాడు పంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు, ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య పనుల కోసం వచ్చిన కార్మికులకు బట్టలను పెదకూరపాడు ఎండిఓ మల్లేశ్వరి, పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు చేతుల మీదుగా శనివారం అందజేశారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల కేంద్రంలోని పలోటి జూనియర్ కాలేజీలో గుడ్ షెఫర్డ స్వచ్ఛంద సంస్థ సిస్టర్స్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బత్తుల బాబు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పలోటి జూనియర్ కాలేజ్ ఫాదర్ వినోద్, రిసోర్స్ పర్సన్ గా సిస్టర్ డియానా మాట్లాడారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సత్తెనపల్లి అగ్నిమాపక అధికారి ఎంవీ సుబ్బారావు విద్యార్థులకు వివరించారు.సత్తెనపల్లి హెూలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లోవిద్యార్థులకు ,అధ్యాపకులకు ,విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అగ్నిమాపక సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు.

పోలీస్ స్టేషన్ కు కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర నాయకులు వడ్లమూడి వెంకట కిషోర్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు కంప్యూటర్ బహు కరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వడ్లమూడి వెంకట కిషోర్ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ లో ఉన్న కంప్యూటర్ కు సిపియు బహు కరించటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా స్టేషన్ కు కంప్యూటర్ బహుకరించిన వడ్లమూడి వెం కట కిషోర్ ను ఎస్ ఐ రవీంద్రబాబు అభినందించారు.

రైల్లో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : కాచిగూడ నుండి తిరువన్నామలై వెళుతున్న ప్రత్యేక రైల్లో మహిళా మెడలో ఉన్న బంగారు గోలుసును గుర్తు తెలియని దుండగుడు లాక్కెళ్ళాడు. ఈ సంఘటన రెడ్డిగూడెం రైల్వే స్టేషన్ లో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. హైదరా బాద్ కు చెందిన దేవీ ప్రియ కాచిగూడ నుండి తిరువన్నామలై వెళుతున్న ప్రత్యేక రైల్లో ఎస్2 బోగీలో ప్రయాణిస్తుంది. రెడ్డిగూడెం రైల్వేస్టేషన్ లో ప్రత్యేక రైలు ను క్రాసింగ్ కోసం రైల్వే అధికారులు అర్ధరాత్రి నిలిపి వేశారు. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని యువకుడు మహిళా మెడలో ఉన్న బంగారు గోలుసును లాకెళ్ళాడు. లక్షా యాభై వేలు విలువ గల సుమారు 29గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారని బాధిత మహిళ గుంటూరు లో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



జిల్లాలో పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పీఆర్ వన్ యాప్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన పీఆర్ వన్ యాప్ ద్వారా జిల్లాలో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తామన్నారు. ఎంపీడీఓలు, ఈవో ఆర్డీ లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు యాప్ గురించి సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను యాప్ లో నమోదు చేసే కార్యక్రమాన్ని ఆదివారం సైతం కొనసాగించాలని ఆదేశించారు. ఆదివారం నాటికి యాప్ నమోదులో వెనకబడిన మండలాల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. డీపీఓ ఎం.విజయ భాస్కర్ రెడ్డి, డీఎల్డీఓలు వెంకట్ రెడ్డి (నరసరావు పేట), గఫూర్ నాయక్ (గురజాల), రాజగోపాల్ (సత్తెనపల్లి), డీపీఆర్వో ఓం ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

వర్షాల కారణంగా వ్యాధుల ప్రభావం

ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే అరవిందబాబు

వర్షాల కారణంగా వ్యాధులు విస్తరించే ప్రభావం ఉందని చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మున్సిపల్ సచివాలయ శానిటేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొద్ది రోజులుగా వర్షాలు తీవ్రంగా పడుతున్న నేపథ్యంలో వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై పారుతోందని, ఫలితంగా దోమలు వ్యాపిస్తున్నాయనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించి,సరైన నిర్ణయం తీసుకునే బాధ్యతాయుతమైన స్థానంలో మనం ఉన్నందున ఎప్పుడూ ప్రజల కోసం ముందుండి పని చేయాలన్నారు.యంగ్ అండ్ యాక్టివ్ సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. అక్రమ భవన నిర్మాణాల విషయంలో కూడా కచ్చితంగా చట్టం పాటించాల్సిందేనన్నారు.సైడ్ కాలువల విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించిందని పేర్కొన్నారు.ఇళ్ల నుండి వచ్చే మురుగు తొలగింపు పై దృష్టి పెట్టాలన్నారు. శానిటేషన్ సిబ్బందికి కావాల్సిన సదుపాయాలు కల్పించేందుకు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమర్థవంతంగా పని చేసిన సిబ్బందికి అవార్డులు, రివార్డులు ఇస్తామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. టిడిపి నాయకులు కొట్ట కిరణ్, వాసిరెడ్డి రవి,కొవ్వూరు బాబు,మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

నర్సరీ చట్టం నిబంధనలు పాటించండి

ఉద్యాన అధికారి యన్. సురేష్

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నర్సరీ యజమానులు నర్సరీ చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉద్యాన శాఖాధికారి యన్.సురేష్ అన్నారు. మాచర్ల మండలంలోని రాయవరం, కంభంపాడు గ్రామాలలో ఉన్న షేడ్ నెట్ నర్సరీలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షేడ్ నెట్ చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్ తో రక్షణ కల్పించాలన్నారు. నర్సరీ యజమానులు, రైతులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు అభినందన సభ

ప్రజాశక్తి-యడ్లపాడు

ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే విద్యార్థుల ఉత్కృత్తమ ఫలితాలు లభించాయని లింగారావుపాలెం గ్రామ అభివృద్ధి వ్యవస్థాపకులు కాళహస్తి సుబ్బారావు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులకు గ్రామస్తులు శనివారం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో అత్యధిక ఉత్తీర్ణతను సాధించేందుకు కృషి చేయడం ప్రశంశానీయమన్నారు. 10వ తరగతిలో సయ్యద్ జావెద్ 580 మార్కులు, గాండ్ల సుశాంత్ 574 మార్కులు సాధించడంతో పాటు వీరిద్దరు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. అలాగే 500లకు పైగా మార్కులు సాధించిన వారు మరో 12 మంది ఉండడం విశేషమన్నారు. అదే ఏడాది ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొనడం క్రీడారంగం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఉపాధ్యాయుల అంకిత భావం, సమగ్ర విద్యా ప్రణాళికకు ఇది తార్కాణం అన్నారు. పాఠశాల అభివద్ధి, విద్యాభివద్ధిపై గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు ప్రసంగించారు.

అనంతరం హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులను గ్రామస్తులతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో నంబూరు బసవయ్య, శివరామకృష్ణయ్య, వీరాంజనేయులు, గుంటుపల్లి రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు తోకల వీరరాఘవయ్య, మండెపూడి సాంబశివరావు, గోగడ హరిబాబు, రావూరి వెంకటేశ్వర్లు, కట్టా బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాంకు ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ రక్షణ రంగ సార్వభౌమత్వానికి కషి చేసిన వారిలో ఏపీజే అబ్దుల్ కలాం అగ్రభాగాన ఉంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం భారత మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం 9 వ వర్ధంతి సందర్భంగా గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పల్నాడు రోడ్డులో అబ్దుల్ కలాం విగ్రహానికి నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు.




అబ్దుల్ కలాం విద్యార్థులకు ఆదర్శం

ప్రజాశక్తి-గుంటూరు

ఏపిజె అబ్దుల్ కలాం 9వ వర్థంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బిసి హాస్టల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఎ.యశ్వంత్ మాట్లాడుతూ దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం యువతకు పెద్ద స్ఫూర్తి అన్నారు. కలలు కనడటం అందరికీ సాధారణమేనని, వాటిని సాకారం చేసుకోవటం మాత్రం కొందరికే సాధ్యమని, అది నిరంతర కృష్టి, పట్టుదలతోనే సాధ్యం అవుతుందని చెప్పారన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలి

మాలమహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రిలే దీక్షలు



మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో మాలమహానాడు ఆధ్వర్యంలో రిలేదీక్షలు

ప్రజాశక్తి మంగళగిరి : ఎస్‌టి, ఎస్‌సి విద్యార్థుల కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలు నిర్వాహకులు, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గుర్రం రామారావు మీడియాతో మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 256 స్కూల్స్‌లో 50 వేలమంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారని ఈ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. ఈ పథకం రద్దు వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లగా దీని కొనసాగించాలని చెప్పడం జరిగిందని రామారావు తెలిపారు. ఇప్పటికే స్కూల్స్‌లో అడ్మిషన్ జరిగి తరగతుల నిర్వహిస్తున్నారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించి విద్యా సంవత్సరం నష్టపోకుండా తక్షణమే పరిపాలన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు అడ్మిషన్ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిలే దీక్షలో గుర్రం రామారావు, జి ప్రకాష్, కే కౌశిక్ కూర్చున్నారు. దీక్షలకు పట్టణ అధ్యక్షులు గాలి జాన్, బడుగు బలహీన సామాజిక వర్గాల సంక్షేమ సేవ రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందారావు, జి విజయ్ కుమార్, జి అనూష, జి రత్నకుమారి, కే కుమారి బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచెర్ల హరి, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర కో కన్వీనర్ ఎస్ కుళ్ళాయప్ప, మద్దతు తెలియజేశారు.



ప్రజలకు సేవ చేయడమే రోటరీ ధ్యేయం

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజలకు సేవ చేయడమే రోటరీ క్లబ్ ధ్యేయమని ఇటీవల నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు అన్నారు. శనివారం రోటరీ క్లబ్ తాడేపల్లి ఆధ్వర్యంలో చిగురు అనాథ ఆశ్రమంలో 200 మందికి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కంటి వైద్యంతో పాటు చర్మం, దంత పరీక్షలు నిర్వహించారు. అమరావతి ఆసుపత్రి, షైన్ ఆసుపత్రి, ఆలోవయ ఆసుపత్రి సంయుక్తంగా వైద్యులు తమ సేవలు అందించారు. వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు రమేష్‌బాబు తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులు అందజేసినట్లు చెప్పారు. క్లబ్ కార్యదర్శి సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సేవా రంగంలో రాణించాలనుకునే వారు ఆగిపోకుండా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్‌ఉమెన్ జి.శ్రీలత, చంద్ర ఓబులారెడ్డి, శ్రావణి, బసివిరెడ్డి పాల్గొన్నారు.



నీటిలో గంబూషియా చేపలు వదులుతున్న జిల్లా మలేరియా అధికారి

దోమల లార్వా గంబూషియా చేపలతో నిర్వీర్యం

ప్రజాశక్తి-తెనాలి

దోమల లార్వా నిర్వీర్యం చేయడానికి గంబూషియా చేపలు ఉపకరిస్తాయని జిల్లా మలేరియా అధికారి టి మురళీకష్ణ సుబ్బరాయణం అన్నారు. పురపాలక సంఘం పరిధిలో బుర్రిపాలెం రోడ్ హడ్కో కాలనీ లో గుంతలలో నిలిచి ఉన్న మురుగునీటిపై గంబుషియా చేపలను ఆయన వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, తెనాలి డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు ఉచితముగా చేయడమే కాకుండా మందులు కూడా పంపిణీ చేస్తారని, ప్రజల సొంత వైద్యము కూడదని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు సహాయ మలేరియా అధికారి రాజు నాయక్, శివ గణేష్ ,తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఎం బాలచంద్రమౌళి, వంగల పున్నారెడ్డి, రవికుమార్, డి శ్రీనివాసరావు, బి మల్లేశ్వరరావు, టీ రామప్రసాద్, డి నాగమల్లేశ్వరరావు, రత్నాకరరావు, షేక్ రషీద్, నవీద్, భాషిద్ పాల్గొన్నారు.

వాసంతి మృతిపై విచారణ చేయాలి

ప్రజాశక్తి-మంగళగిరి

మచ్చుమర్రిలో మృతి చెందిన వాసంతి కేసులో పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచెర్ల హరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షకు హరి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మీడియాతో మాట్లాడుతూ మృతి చెందిన వాసంతి కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకుందనివిమర్శించారు ఈ సంఘటన జరిగి 21 రోజులు అవుతున్న నేటికీ మృతదేహం లభ్యం కాలేద న్నారు. ఇటీవల ఎస్సీ ఎస్టీ చిన్నారులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి వీటిని నివారించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. హోంమంత్రి అత్యాచారాలు దాడులు పై కఠిన చర్యలు తీసుకుంటామని మాటలు చెప్పటం తప్ప ఎక్కడ న్యాయం జరగటం లేదు అని అన్నారు. సమావేశంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర కోకన్వీనర్ ఎస్ కుళ్లాయప్ప, కె సుక్కమ్మ కె రజిని వరికూటి ప్రియ, పగిడి స్వర్ణలత, కర్ర శ్రీవల్లి, చిన్నం రాణి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి, పెదనందిపాడు



జిల్లా పంచాయతీ అధికారిణి శ్రీదేవికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

పెదనందిపాడు మండలంలోని ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీ అధికారులతో జిల్లా పంచాయతీ అధికారి శ్రీదేవి శనిఆవరం సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు జిల్లా పంచాయతీ అధికారి శ్రీదేవికి మండలంలో మురుగునీటి సమస్య గురించి వినతిపత్రం అందజేశారు, డ్రైనేజీలు పూడిక తీయకపోవడం వలన వర్షాలకు పొంగి రోడ్ల మీదకి వస్తున్నాయని తెలిపారు. తద్వారా దోమలు వ్యాప్తి చెంది రోగాలకు కారణం అవుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు . కార్యక్రమంలో టిడిపి నాయకులు చాగంటి సత్యహర్ష ,నూతి శ్రీనివాసరావు, ప్రసాదు ,నూతి సుందర్ రావు పాల్గొన్నారు.

బిసిలకు టిడిపి ప్రాధాన్యత ఇవ్వలేదు

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి బిసిలకు ప్రాధాన్యత ఇవ్వలేదని జాతీయ బిసి చైతన్య కమిటీ విమర్శించింది. సిఎం, డిప్యూటీ సిఎం పదవులు ఒసిలకు కేటాయించకుని బిసిలను చిన్నచూపు చూసిందని ధ్వజమెత్తింది. జాతీయ బిసి చైతన్య కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విస్తృత సమావేశం శనివారంఉండవల్లి రాజగృహ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కమిటీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో బిసిలు ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. కనీసం ఈ ప్రభుత్వం బిసిలను గుర్తించలేదని విమర్శించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దాడులు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. బిసిలకు రక్షణ చట్టం కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు పెంచి ఎబిసిడి వర్గీకరణ చేయాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ బిసిలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల్లో లక్షలాది మందికి ఉపాధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దే బాధ్యత అందరిది

ప్రత్యేక అధికారి ఎ. లక్ష్మీ కుమారి

ప్రజాశక్తి-చేబ్రోలు



మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దాలంటే సర్పంచ్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని శనివారం గొడవర్రు సందర్శించిన మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గ్రామాభివృద్ధికి పలు సూచనలు చేశారు. అనంతరం ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్డును సందర్శించి, షెడ్డు సెగ్రిగేషన్ ప్రాసెస్ చేసుకొనటం మెరుగువంతం కోసం సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వివరాలు, విద్యార్థుల్లో పఠనా సామర్థ్యాలైన చదవడం రాయడం అంశాలను పెంపొందేలా మరింత కృషి చేయాలన్నారు. శిక్ష సప్తాహ్ 6 వ రోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను, రక్షిత మంచినీటి సరఫరా పరిశీలించి, డయేరియా ప్రబలే అవకాశాలు లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. హెల్త్ క్లినిక్‌ను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. పిల్లల తినే ఆహార పదార్థాలను రుచి చూసి పరిశీలించారు. అనంతరం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నీటి నమూనాలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీరం జానకిదేవి ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి జి శ్రీనివాస్ రావు , మండల కోఆర్డినేటర్ జి ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు జి శ్రీనివాసరావు, జి రమాకాంత్ రెడ్డి , ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్ వేస్తున్న డాక్టర్ అనూష

విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి వీవర్స్ కాలనీ ఎంటీఎంసీ హైస్కూల్లో స్థానిక గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్ వేశారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10, 16 సంవత్సరాల పిల్లలకు మాత్రమే టీడీ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు టెటానస్, డిఫ్తీరియా వ్యాధులు సోకకుండా ఉండటానికి ముందు జాగ్రత్తగా ప్రభుత్వం టీడీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతుందన్నారు. పిల్లలు ఆటలాడుకునేటప్పుడు తగిలే గాయాల ద్వారా టెటానస్ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు గురవుతారన్నారు. డిఫ్తీరియా వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉంటానికి పిల్లలకు తల్లిదండ్రులు టీడీ వ్యాక్సినేషన్ తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సూపర్వైజర్ వెలగపూడి జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



సీకే బాలికల పాఠశాలలో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

మంత్రి నారా లోకేష్‌కు వచ్చిన నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి : మంత్రి నారా లోకేష్ తనను కలవడానికి వచ్చే వారంతా పుష్పగుచ్ఛాలు, శాలవాలకు బదులు నోటు పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులకు పనికొచ్చే విద్యాసామాగ్రి తీసుకు రావాలని గతంలో కోరారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఆయనను కలవడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అధికారులు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, షార్పనర్స్, ఎరైజర్స్‌ను అందజేశారు. వాటిని మంగళగిరి పట్టణంలోని సీకే బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక నాయకుల ద్వారా శనివారం పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యార్థులకు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, పాఠశాల పాలకమండలి అధ్యక్షులు చింతకింది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి దేవస్థానం ఆవరణలో శ్రీ రాధాకృష్ణా యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 28న సాయంత్రం ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకృష్ణా యోగి గురూజీ శనివారం తెలిపారు. మూడు వారాలు పాటు జరిగే యోగ శిక్షణ శిబిరంలో యోగాసనములు, ధ్యానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. యోగ సాధన ద్వారా మానసిక, శారీరిక వ్యాధులతోపాటు 72 రకాల దీర్ఘ కాలిక వ్యాధులు మటుమాయమవుతాయన్నారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బయోటెక్నాలజీ లో ప్రియాంకకు డాక్టరేట్



ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగంలో పరిశోధన చేసినందుకు జి. ప్రియాంక కు పిహెచ్ డి (డాక్టరేట్) డిగ్రీని ప్రధానం చేసినట్లు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. డాక్టర్ ఏ. కష్ణ సత్య పరిశోధన పర్యవేక్షణలో లిసోయ్ మిల్క్ నుంచి వేరు చేయబడిన మైక్రోఎన్ క్యాప్స్ లేటెడ్ ల్యాబ్స్ యొక్క సర్వైవల్ అండ్ స్థిరత్వంపై అధ్యయనాలులి అనే అంశంపై పరిశోధన చేసినందుకు ప్రియాంక పిహెచ్ డి పొందారు.

న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజి అధ్యాపకునికి డాక్టరేట్



ప్రజాశక్తి - మాచర్ల

మండల పరిధిలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యపకునిగా పని చేస్తున్న వై రాజేష్‌కు వెల్‌టెక్ యూనివర్శిటి పిహెచ్‌డి ప్రధానం చేసింది. పిహెచ్‌డి సాధించిన రాజేష్‌ను కళ శాల సెక్రటరి జున్నా శ్రీని వాసరెడ్డి, ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి మరియు సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించి అభినం దించారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న వై.వి.ఆంజనేయులు తదితరులు

భారతీయ విజ్ఞాన వ్యవస్థలపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజి పూర్వ విద్యార్థుల సంఘం, హైదరాబాద్ బలెంఫార్ ప్రైవేటు లిమిటెడ్, మెదక్ జైంత్ హెల్త్‌కేర్ సహకారంతో 'భారతీయ విజ్ఞాన వ్యవస్థలు' అనే అంశంపై జాతీయ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చలపతి ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శనివారం లాంలోని కళావాలలో పోటీలకు సంబంధించిన కరపత్రాలను విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు ఆవిష్కరించారు. పోటీల్లో పాల్గొనే వారు ఆగస్టు 5వ తేదీలోగా వారి వివరాలో కూడిన వ్యాసరచనను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని తెలిపారు. అలాగే వంద రూపాయాలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, వివరాలను గూగుల్ ఫాం ద్వారా నమోదు చేయాలన్నారు. వ్యాసాలను eventsclpt@gmail.com కు పంపించాలన్నారు.



డిగ్రీ పట్టాలు అందిస్తున్న రామకృష్ణ, రాయపాటి శ్రీనివాస్ తదితరులు

మేక్ ఇన్ ఇండియాలో విద్యార్థులే కీలకం : ఇస్రో డైరెక్టర్ రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి సమస్యను ఒక అవకాశంగా భావించి, వాటి పరిష్కారానికి విద్యార్థులు ఆలోచనలు చేయాలని ఇస్రో డైరెక్టర్ బి.ఎన్.రామకృష్ణ అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం నిర్వహించిన 36వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు రామకృష్ణ, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ కంచర్ల గంగాధర్ హాజరయ్యారు. బి.ఎన్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాలపై అధిక ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో శాసించే స్థాయికి చేరుతుందన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో కీర్తి అగ్ర స్థానంలో ఉందని, స్పేస్ ఇండస్ట్రీలో 300 బిలియన్ డాలర్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని, దానిలో భారతదేశ వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉండడం బాధాకరమన్నారు. వీటిని వద్ధి చేసుకోవడంలో ప్రభుత్వ తోడ్పాటుతో పాటుగా ప్రైవేట్ సంస్థల సహకారం అవసరమని తెలిపారు. భారతదేశం స్వతంత్రంగా ఉపగ్రహాల తయారీతో పాటు ప్రయోగాల్లో సత్ఫాలితాలు సాధించుకోవడం ఆనందదాయకమని, ఎలక్ట్రానిక్ పరికరాలు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి విద్యార్థులు అంకుర పరిశ్రమల స్థాపనలు వైపు ద్రుష్టి సారించాలని పేర్కొన్నారు. ఏఎన్‌యు వీసీ కంచర్ల గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు భారతదేశ అభివధే లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేయాలని, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం 2020-24వ సంవత్సరం 36వ బ్యాచ్ విద్యార్థులలో వివిధ బ్రాంచిలలో డిగ్రీ పూర్తి చేసుకున్న 1066 మందికి, అలాగే 161 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు పట్టాలు అందజేశారు. అదే విధంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీశ్‌కుమార్ మద్దినేని, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ, ఉపాధి కల్పనపై కార్యాచరణ ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు అందరూ సీడాప్, డీఆర్డీఏ, మెప్మా అధికారులను సమన్వయం చేసుకొని నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించడంపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లాలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనకు గత సమావేశంలో తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్ మాట్లాడుతూ జిల్లాలో 9 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్మాణ, ఆటో మొబైల్ , వ్యవసాయ , బ్యూటిఫియన్ , హోటల్ మేనేజ్ మెంట్ , ఐటి రంగాల్లో యువతకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ద్వారా కొన్ని యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నామని, ప్రస్తుతం ఫిరంగి పురంలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ విజయవంతంగా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. జిల్లా ఉపాధి అధికారి రఘు మాట్లాడుతూ జిల్లా ఉపాధి కార్యాలయాన్ని మోడల్ కెరియర్ సెంటర్‌గా మార్చనున్నట్లు తెలియజేస్తూ, గత ఆరు మాసాల నుండి సీడాప్‌తో కలసి నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ఏ.బి.ఆర్. ఎస్.ఈ.టి.ఐ డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఏసి రిపేర్, ఫోటోగ్రఫీ , వీడియోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నామని, శిక్షణకు హాజరయ్యే దూరప్రాంత యువతకు ఉచిత వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుం దన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలలో ఎన్ని ఖాళీలు వున్నాయో తెలియట్లేదని, యువత ఉద్యోగాల కోసం హైదరాబాదు వెళుతున్నారని, పరిశ్రమల శాఖను కూడా కమిటీలో చేరిస్తే పరిశ్రమల్లో ఖాళీలు తెలుస్తాయన్నారు. తద్వారా యువతకు జిల్లాలోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంలో అమరావతి క్యాపిటల్ రీజయన్‌లో నిర్మాణ , సర్వే రంగాలకు ఎక్కువ డిమాండ్ ఉందని, నిర్మాణ రంగంలోని బిల్డర్ అసోసియేషన్‌తో మాట్లాడి వారికి ఎలాంటి నైపుణ్యం గల వారు కావాలో తెలుసుకొని, ఆయా రంగాల్లో యువతకు ఉపాధి కల్పించాల్సి వుందన్నారు. అలాగే మంగళగిరి చేనేత పరిశ్రమ దేశ వ్యాప్తంగా పేరు గాంచిందని , అక్కడ క్లస్టర్స్ ఏర్పాటు చేసి ఎలాంటి వత్తి నైపుణ్యం గల వారు కావాలో, వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలో, వారి జీవనోపాధి ఎలా వుంటుందో ఆలోచించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఐటీఐ , పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేయాలని , ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద యువతకు బేసిక్ , అడ్వాన్స్ ట్రైనింగ్ అందించాలన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి వారు స్వయం ఉపాధి రంగాలలో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలన్నారు. సమావేశంలో మెప్మా పిడి కె. వెంకటేశ్వర్లు , డిఎస్‌డిఓ పి.ప్రణయ్, డిప్యూటీ డైరెక్టర్ ఇండస్ట్రీస్ యం.సుధాకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పండ్లు అందిస్తున్న రత్తయ్య

విజ్ఞాన్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులందరూ రక్తదానం చేయాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపునిచ్చారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో లావు రత్తయ్య జన్మదినం సందర్భంగా శనివారం విద్యార్థులు రక్తదానం చేశారు. జీజీహెచ్, నీడ్స్ బ్లడ్‌బ్యాంక్, లైఫ్‌షేర్, తలసేమీయా నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని కావున ప్రతి ఒక్కరూ రక్తదానంచేయాలన్నారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని, కావున ఎవరూ అపోహలు పెట్టుకోవద్దన్నారు. అనంతరం విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజికి చెందిన 400 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే తెనాలి చెంచుపేటలోని యేల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు, కోయవారిపాలెం వద్ధాశ్రమానికి, గాంధీ ఆశ్రమానికి, షిరిడి సాయి బ్లైండ్ స్కూల్, కళాభారతి బ్లైండ్ స్కూల్‌కు, చిన్నపిల్లల ఆశ్రమానికి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు అందజేశారు.వేజండ్ల, జాగర్లమూడి, అంగలకుదురు, నారాకోడూరు ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థులకు కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో అభ్యుదయ విద్యార్థినుల ప్రతిభ



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్, ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-గుంటూరు :ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలలో తమ విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించటంతోపాటు, యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజి డైరెక్టర్ బిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. మైక్రో బయాలజీలో సిహెచ్.జయశ్రీ, నజీరున్ 800కిగాను 770, డేటా సైన్స్‌లో ఫౌజియా 778, బిసిఎలో యం.రోహిణి 770, కంప్యూటర్ సైన్స్‌లో యం.రోహిణి 770, స్టాటిస్టిక్స్‌లో కె.శిరీషా 762, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌లో ఎవిఎన్‌ఆర్ భవ్య 751, ఫిజిక్స్‌లో ఎస్.కె.యాస్మిన్ 739, బి.కాం షేక్.సుల్తానా 706 మార్కులు సాధించారని తెలిపారు. ఆయా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి.రోహిణీదేవి, అధ్యాపకులు అభినందించారు.

టిజెపిఎస్‌లో అడ్మిషన్లకు హెల్ప్‌డెస్క్

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక టిజెపియస్ కళాశాలలో డిగ్రీ, పి.జి.అడ్మిషన్లకు సంబంధించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి బ్రహ్మం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పి.జి. కోర్సుల గురించి సలహాలు, సూచనలు ఈ డెస్క్ ద్వారా విద్యార్థులకు తెలియచేయటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్ తరువాత ఎటువంటి కోర్సులలో విద్యార్థులు ప్రవేశిస్తే వారి భవిష్యత్తు బాగుంటుంది అనే విషయాన్ని, అదే విధంగా డిగ్రీ చదువుతూనే వారు ఎటువంటి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు వంటి విషయాలు, కెరీర్ ప్లేస్‌మెంట్ గైడెన్స్ వంటి విషయాలు ఈహెల్ప్ డెస్క్ ద్వారా విద్యార్థులు తెలుసుకోవచ్చున్నారు. కావున విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బిఆర్ స్టేడియంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు, శిక్షకులు తదితరులు

ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-గుంటూరు :పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు ఉన్నతంగా రాణించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి ఆకాంక్షించారు. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌డిఓ మాట్లాడుతూ ఒలంపిక్స్ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని, భారత క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ర్యాలీలో క్రీడాకారులు, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.